epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

శనివారం, హైదరాబాద్ 26.10.2024 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:06

www.vishalabharati.com






# దువ్వూరికి పద్మవిభూషణ్.. మందకృష్ణకు పద్మశ్రీ

- బాలకృష్ణకు పద్మభూషణ్
- 2025 పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం
- మొత్తం 139 మందికి పద్మ అవార్డులు
- ఏడుగురికి పద్మవిభూషణ్
- 19 మందికి పద్మభూషణ్
- 113 మందికి పద్మశ్రీ అవార్డులు
- తెలుగు రాష్ట్రాల్లో ఏడుగురికి దక్కిన గౌరవం

గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి సంబంధించి శనివారం నాడు 'పద్మ' పురస్కారాలను ప్రకటించింది. 113 మందికి పద్మశ్రీ, 19 మందికి పద్మ భూషణ్, ఏడుగురికి పద్మవిభూషణ్ అవార్డులను ప్రకటించింది. మొత్తంగా 139 మంది అవార్డులు అందుకోనున్నారు. వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఏడుగురు ఉన్నారు. వైద్యరంగంలో చేసిన కృషికి గాను దువ్వూరు నాగేశ్వర్ రెడ్డికి పద్మ విభూషణ్, కళారంగంలో నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కేఎల్ కృష్ణ (విద్య, సాహిత్యం), మాడుగుల నాగఫణి శర్మ(కళా రంగం), మిరియాల అప్పారావు (కళారంగం), వి.రాఘవేంద్రాచార్య పంచముఖి(సాహిత్యం, విద్య)లకు పద్మశ్రీ అవార్డులు వరించాయి. తెలంగాణ నుంచి మంద కృష్ణ మాదిగకు (సామాజిక సేవ) పద్మశ్రీ అవార్డు దక్కింది.

..మిగతా 2 లో

# ఇందిరమ్మ పేరు పెడితే ఒక్క ఇల్లూ ఇవ్వం



- కేంద్రం డబ్బులిస్తే కాంగ్రెసోళ్ల ఫొటోలా..?
- ప్రధాని పేరు పెడితేనే నిధులు ఇస్తాం
- రేషన్ కార్డులపైనా ప్రధాని ఫొటో పెట్టాలి
- లేదంటే కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వబోం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

2 లో

# ప్రధాని మోడీకి, ఇందిరకు పోలిక ఏంటి..?

- కాంగ్రెస్‌ది చేతల ప్రభుత్వం
- బండి సంజయ్‌వి దిగజారుడు వ్యాఖ్యలు
- వెంటనే క్షమాపణ చెప్పాలి
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఇందిరమ్మ ఇళ్లకు పీఎం అవాస్ యోజన పేరు పెట్టాలన్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. ప్రధాని మోదీకి, ఉక్కు మహిళ ఇందిరకు పోలిక ఏంటని ఆయన ప్రశ్నించారు. పేదల ఇళ్లకు ఇందిర పేరు పేడితే తప్పేంటని మహేష్

..మిగతా 2 లో



# జమిలి ఎన్నికలతో సుపరిపాలన

- ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గిస్తుంది
- సుసంపన్న, సమ్మిళిత భారత్ సాకారానికి పునరంకితం కావాలి
- దేశ ప్రజలనుద్దేశించి రాష్ట్రపతి గణతంత్ర ప్రసంగం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

జమిలి ఎన్నికలు విధాన వైకల్యాన్ని నివారించే మార్గమని, పాలనలో సుస్థిరతను తెస్తాయని, ఖర్చు భారాన్ని తగ్గిస్తాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆమె జాతినుద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటోన్న సాహసోపేత

..మిగతా 2 లో

# పథకాల పండుగ స్టార్ట్

## నేటి నుంచే ఇందిరమ్మ ఇళ్లు, రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు



- కొడంగల్ నుంచి శ్రీకారం చుట్టనున్న రేవంత్
- నేడు నారాయణపేట జిల్లా చంద్రవంచకు సీఎం
- 622 గ్రామాల్లో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు
- రైతు భరోసా, ఆత్మీయ భరోసా 606 గ్రామాల్లో..
- నేటి రాత్రి 12 గంటల తర్వాత ఖాతాల్లోకి డబ్బు
- వచ్చేనెల క్యాబినెట్.. ఇతర లబ్ధిదారుల ఖరారు
- తొలుత మండలానికో గ్రామంలో అమలు
- మార్చి 31లోపు పథకాలు పూర్తిగా అమలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న నాలుగు కీలక పథకాలు ఆదివారం ప్రారంభం కానున్నాయి. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పథకాలను సర్కారు ప్రారంభించబోతోంది. రైతులకు పంట పెట్టుబడి అందించే రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు ఆర్థిక సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పేదలకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు ప్రారంభం కానున్నాయి. వీటి కోసం ప్రభుత్వం పలు రకాలుగా కసరత్తు చేసింది.

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

విధి విధానాల రూపకల్పన మొదలుకొని.. దరఖాస్తుల స్వీకరణ, గ్రామసభల నిర్వహణ, లబ్ధిదారుల ఎంపిక వంటి ప్రక్రియలు చేపట్టింది. కానీ, లబ్ధిదారుల ప్రక్రియ ఇంకా కొలిక్కి రాలేదు. పథకాలను మాత్రం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం పోలీసు కమాండ్ కంట్రోల్

..మిగతా 2 లో

# పద్మ పురస్కారాల్లో తెలంగాణకు అవమానం

- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు బుట్టదాఖలు
- మేము చెప్పిన వారికీ ఒక్కరికీ ఇవ్వలేదు
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

..మిగతా 2 లో



# పెట్టుబడులే రియల్ గ్రోత్‌కు ఇంధనం

- రియల్ ఎస్టేట్ రంగాన్ని ఊరిస్తున్న దావోస్ పెట్టుబడులు
- హైదరాబాద్ కేంద్రంగా విస్తరణకు ముందుకొచ్చిన బడా కంపెనీలు

3 లో

# త్రిపుర గవర్నర్ ఫోన్ ట్యాప్!

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త ట్విస్ట్
- 15 రోజుల పాటు ఇంద్రసేనా రెడ్డి ఫోన్‌పై నిఘా
- పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి కీలక విషయాలు
- దాదాపు 300 మంది నాయకుల ఫోన్లు ట్యాపింగ్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పలువురి నేతల ఫోన్లు ట్యాపింగ్ కు గురయ్యాయనే ఆరోపణలున్నాయి. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాయ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించింది. కేసు నమోదైన వెంటనే పలువురు నేతలు ముందుకొచ్చి తమ ఫోన్లను కూడా బీఆర్ఎస్ ట్యాప్ చేసిందని ఫిర్యాదులు చేశారు. పలువురు బీజేపీ నేతలు కూడా ఇందులో ఉన్నారు. తాజాగా త్రిపుర

..మిగతా 2 లో

# వారం రోజుల్లో.. నలుగురు రైతుల ఆత్మహత్య

- ఆదిలాబాద్ జిల్లాలో కలకలం
- తాజాగా చెట్టుకు ఉరేసుకున్న రైతు నర్సయ్య
- అప్పులు తీర్చలేక మనస్తాపంతో ఆత్మహత్య
- రైతుల ఆత్మహత్యలకు అంతం ఎప్పుడు..?
- రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..
- ఎక్స్ వేదికగా మాజీ మంత్రి హరీష్‌రావు ఫైర్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఆదిలాబాద్ జిల్లాలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ వారంలో ఇప్పటికే ముగ్గురు అన్నదాతలు బలవన్మరణం చెందగా తాజాగా మరో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. జిల్లాలోని బజార్‌హత్నూర్ మండలం వర్తమన్నూర్‌కు చెందిన మామిళ్ల నర్సయ్య (55) అప్పుల బాధతో తన వ్యవసాయ భూమి సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకుని మరణించాడు. రుణమాఫీ అవ్వక, పంట కోసం చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. తనకున్న ఆరు ఎకరాల్లో పత్తి,

..మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
26.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# దువ్వూరికి పద్మవిభూషణ్.. మందకృష్ణకు పద్మశ్రీ

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

**పద్మ విభూషణ్ అవార్డులు..**

శ్రీ దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి - వైద్య రంగం - తెలంగాణ
జస్టిస్ (పెన్షన్) శ్రీ జగదీష్ సింగ్ ఖేహర్ - ప్రజా వ్యవహారాలు - చండీగఢ్
శ్రీమతి కుముదిని రాజనికాంత్ లఖియా - కళలు - గుజరాత్
శ్రీ లక్ష్మీనారాయణ సుబ్రహ్మణ్యం - కళలు - కర్ణాటక
శ్రీ ఎం. టీ. వాసుదేవన్ నాయర్ (మరణాంతరం) - సాహిత్యం, విద్య - కేరళ
శ్రీ ఒసాము సుజుకి (మరణాంతరం) - వాణిజ్యం, పరిశ్రమ - జపాన్
శ్రీమతి శారదా సింహా (పోస్టుహమస్) - కళలు - బిహార్

**పద్మ భూషణ్..**

శ్రీ ఎ. సూర్య ప్రకాశ్ - సాహిత్యం, విద్య - జర్నలిజం - కర్ణాటక
శ్రీ ఆనంద్ నాగ్ - కళలు - కర్ణాటక
శ్రీ బిబేక్ దేబ్రోయ్ (మరణాంతరం) - సాహిత్యం, విద్య - ఢిల్లీ
శ్రీ జతిన్ గోస్వామి - కళలు - అసోం
శ్రీ జోస్ చాకో పెరియప్పురం - వైద్య రంగం - కేరళ
శ్రీ కైలాష్ నాథ్ దీక్షిత్ - ఇతరులు - పురావస్తు శాస్త్రం - ఢిల్లీ
శ్రీ మనోహర్ జోషి (మరణాంతరం) - ప్రజా వ్యవహారాలు - మహారాష్ట్ర
శ్రీ నల్లి కుప్పస్వామి చెట్టి - వాణిజ్యం, పరిశ్రమ - తమిళనాడు
శ్రీ నందమూరి బాలకృష్ణ - కళలు - ఆంధ్రప్రదేశ్
శ్రీ పి.ఆర్. శ్రీజేష్ - క్రీడలు - కేరళ
శ్రీ పంకజ్ పటేల్ - వాణిజ్యం, పరిశ్రమ - గుజరాత్
శ్రీ పంకజ్ ఉదాస్ (మరణాంతరం) - కళలు - మహారాష్ట్ర
శ్రీ రాంబహదూర్ రాయ్ - సాహిత్యం, విద్య - జర్నలిజం - ఉత్తర ప్రదేశ్
సధ్వి రీతాంభరా - సామాజిక సేవ - ఉత్తర ప్రదేశ్
శ్రీ ఎస్. అజిత్ కుమార్ - కళలు - తమిళనాడు
శ్రీ శేఖర్ కపూర్ - కళలు - మహారాష్ట్ర
శ్రీమతి శోబనా చంద్రకుమార్ - కళలు - తమిళనాడు
శ్రీ సుషిల్ కుమార్ మోడి (మరణాంతరం) - ప్రజా వ్యవహారాలు - బిహార్
శ్రీ వినోద్ ధామ్ - శాస్త్రం, ఇంజనీరింగ్ - యునైటెడ్ స్టేట్స్

**పద్మశ్రీ అవార్డులు..**

శ్రీ మంద క్రిష్ణ మడిగ - ప్రజా వ్యవహారాలు - తెలంగాణ
శ్రీ మారుతి భుజంగ్రావ్ చితంపల్లి - సాహిత్యం, మరియు విద్య - మహారాష్ట్ర
శ్రీ మిరియాల అప్పారావు (మరణాంతరం) - కళలు - ఆంధ్రప్రదేశ్
శ్రీ నాగేంద్ర నాథ్ రాయ్ - సాహిత్యం, విద్య - పశ్చిమ బెంగాల్
శ్రీ నారాయణ్ (భులాయి భాయి) (మరణాంతరం) - ప్రజా వ్యవహారాలు - ఉత్తర ప్రదేశ్

# జమిలి ఎన్నికలతో సుపరిపాలన

తరువాయి భాగం

సంస్కరణల ద్వారా ఉత్తమ ఫలితాలు రాబోతున్నాయన్నారు. ముఖ్యంగా ఆర్థిక పురోగతి కారణంగా పేదరికం తగ్గుముఖం పట్టిందన్నారు. డిజిటల్ చెల్లింపులతో పాటు లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేయడం వ్యవస్థలో పారదర్శకత తీసుకొచ్చిందని రాష్ట్రపతి తెలిపారు. బ్రిటీషు కాలం నాటి చట్టాల స్థానంలో కొత్త చట్టాలు తీసుకురావడాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలో చాలా చోట్ల మహిళల సమానత్వం అనేది సుదూరమైన ఆదర్శంగా ఉన్న కాలంలోనే భారత మహిళలు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని రాష్ట్రపతి చెప్పారు.





# పథకాల పండుగ స్టార్ట్

తరువాయి భాగం

సెంటర్‌లో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, నాలుగు పథకాలకు సంబంధించిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం భట్టి, ముగ్గురు మంత్రులు సమావేశ నిర్ణయాలను సచివాలయంలో మీడియాకు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని నాలుగు పథకాలను మొదటి దశగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లబ్ధిదారుల వివరాలు కొలిక్కి రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకుంది. నాలుగు పథకాలకు సంబంధించి ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులు ప్రస్తుతం జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్నాయి. దరఖాస్తుల ఖరారు ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నందున.. ముందుగా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, ఆ గ్రామంలో నాలుగు పథకాలను సంతృప్త స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే.. ఆ గ్రామంలో నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారులు ఎంత మంది ఉంటే అంత మందికీ మంజూరు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో 622 రెవెన్యూ మండలాలు ఉన్నాయి. వీటిలో మండలానికి ఒక గ్రామం చొప్పున 622 గ్రామాల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు అమలు కానున్నాయి. కానీ, హైదరాబాద్‌లోని మండలాలకు రైతు భరోసా, ఇందిర ఆత్మీయ భరోసా పథకాల ఆవశ్యకత లేనందున.. మిగతా జిల్లాల్లో ఉన్న 606 మండలాల్లోని 606 గ్రామాల్లో మొత్తం నాలుగు పథకాలను అమలు చేయనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి.. నారాయణపేట జిల్లా కోస్గి మండలంలోని చంద్రవంచ గ్రామంలో నాలుగు పథకాలను ప్రారంభిస్తారు. ఎంపిక చేసిన గ్రామాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మంజూరు పత్రాలను అందజేస్తారు. రేషన్ కార్డులు కూడా ఇస్తారు.

# చదువులు, ఆటల్లో విజ్ఞాన్ నెంబర్ వన్

- దీనికి కారణం మా విద్యావిధానమే
- విజ్ఞాన్ సంస్థల వైస్‌చైర్‌పర్సన్ రాణి రుద్రమదేవి
- విద్యార్థుల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యం
- ప్రాంతీయ పాస్ పోర్ట్ అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ
- విద్యార్థులు పట్టుదలతో ముందుకెళ్లాలి
- నటుడు, దర్శకుడు వెంకీ అట్లూరి
- ఘనంగా నిజాంపేట్ విజ్ఞాన్ బోట్రీ స్కూల్ 30వ వార్షికోత్సవ వేడుకలు




విశాలభారతి, హైదరాబాద్

విజ్ఞాన్ బోట్రీ స్కూల్, నిజాంపేట్ 30వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక కొండాపూర్ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జొన్నలగొడ్డ స్నేహాజ, IFS (రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీసర్) ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గౌరవ అతిథిగా వెంకీ అట్లూరి (ఇండియన్ ఫిలిం యాక్టర్, స్క్రీన్ రైటర్ & డైరెక్టర్), విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ చైర్ పర్సన్ రాణి రుద్రమదేవి, విజ్ఞాన్ సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ క్రాంతి కిరణ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ శ్రీమతి రాణి రుద్రమదేవి స్వాగతోపన్యాసం చేశారు. విజ్ఞాన్ చదువులో, ఆటల్లో తెలంగాణ ప్రథమ స్థానం సాధించిందని, దీనికి కారణం మా విద్యా విధానమని, ప్రతి విద్యార్థికి ప్రారంభం నుంచి బేసిక్స్ సంబంధించి చక్కని ఫౌండేషన్ ఇస్తామన్నారు. విద్యార్థుల ఉపాధ్యాయుల మధ్య మంచి సంబంధాలు ఉంటాయని, ప్రతి ఏడాది ఉపాధ్యాయులకు 560 గంటల ఓరియంటేషన్ కార్యక్రమం ఉంటుందని తద్వారా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి నేర్చుకుంటారని తెలిపారు. ఇక క్రీడలకు మంచి శిక్షకులు, అన్ని హంగులున్న మైదానం ఉండటము కారణం అన్నారు. విజ్ఞాన్ లో ప్రతి కార్యక్రమాన్ని విద్యార్థులే నిర్వహిస్తారని అందుకు తగిన విధంగా అవకాశం కల్పిస్తామని తెలియజేశారు. ముఖ్య అతిథి, ప్రాంతీయ పాస్ పోర్ట్ అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ మాట్లాడుతూ.. విజ్ఞాన్ ఇతరులలో ఉన్న టాలెంట్ ను గుర్తిస్తుందన్నారు. విద్యార్థులు ఎదుగుదలలో స్కూల్ తో పాటు తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమైనదని.. తల్లిదండ్రులు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలన్నారు. ఈ విషయములో ఒకింత కఠినంగా ఉండాలన్నారు. చదువు ముఖ్యం అని చెప్పాలని..కాసేపు పిల్లలతో గడపాలని.. అన్ని విషయాలు పిల్లలు మీతో చెప్పగలగాలన్నారు. బాలికలు అన్నిరంగాల్లోకి ధైర్యంగా ముందుకు రావాలని చెప్పారు. విద్యార్థులు ఓడిపోయినా భయపడకుండా రెట్టించిన ఉత్సాహం, పట్టుదలతో ముందుకు రావాలని అన్నారు. గౌరవ అతిథి సుప్రసిద్ధ తెలుగు సినిమా దర్శకుడు, నటుడు శ్రీవెంకీ అట్లూరి మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ విద్యలో మొట్ట మొదటి అడుగు విజ్ఞాన్‌దే అన్నారు. విజ్ఞాన్ చదువుతో పాటు జీవితం గురించి దృష్టి పెడుతుందన్నారు. పిల్లలు ఇంటికి రాగానే పేరెంట్స్ డిజిటల్ గ్యాడ్జెట్స్ ఇవ్వకుండా వారితో సమయం గడపమని సూచించారు. సమాజం పట్ల విద్యార్థుల బాధ్యత, వ్యక్తిత్వ వికాసంతో కూడిన నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవటం అనే అంశాల నేపథ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు, అతిథులకు పాఠశాల ప్రిన్సిపల్ జి. పద్మావతి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో విజ్ఞాన్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సందీప్ క్రాంతి కిరణ్, ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్స్, వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పేరు పెడితే ఒక్క ఇల్లూ ఇవ్వం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో నేడు (జనవరి 26న) నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. ఇప్పటికే.. క్షేత్రస్థాయిలో సర్వేలు చేసి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులతో పాటు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించిన అర్హుల జాబితాలను సిద్ధం చేశారు. గ్రామ సభలు నిర్వహించి.. ఆ జాబితాల్లో ఉన్న పేర్లను కూడా ప్రకటించారు. కొన్ని గంటల్లో ఈ పథకాలు ప్రారంభిస్తున్న నేపథ్యంలో.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీపై షాకింగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. నిరుపేదలకు ఇస్తున్న ఇండ్ల పథకానికి ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వబోదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా.. కొత్తగా జారీ చేస్తున్న రేషన్ కార్డులపై కాంగ్రెస్ ఫొటోలు పెడితే కూడా.. ఆ రేషన్ కార్డులు కూడా ఇవ్వబోమన్నారు. తామే స్వయంగా ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలతో ప్రజల్లో గందరగోళం ఏర్పడినట్టయింది. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇచ్చే ఇళ్లు.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా మంజూరు చేసే ఇండ్లేనని బండి సంజయ్ చెప్పే ప్రయత్నం చేశారు. మరోవైపు.. రేషన్ కార్డులు కూడా కేంద్ర ప్రభుత్వమే జారీ చేయనుందని తెలంగాణ ప్రజలకు తెలియజేయేందుకు యత్నించారు. ఈ క్రమంలో.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య వచ్చే విభేదాల వల్ల.. మరి అర్హులైన వారికి ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తారా.. ఆపేస్తారా అన్న అనుమానాలకు తెరతీసినట్టయింది.

# ప్రధాని మోడీకి, ఇందిరకు పోలిక ఏంటి..?

తరువాయి భాగం

కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఇందిరను అవమానించిన సంజయ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అనడానికి దావోస్ పెట్టుబడులే నిదర్శనమని ఆయన తెలిపారు. బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. తాము ప్రధాన మంత్రిని గౌరవిస్తామని, దేశం కోసం ఇందిరమ్మ త్యాగం ముందు మీరు, నీ మోడీ ఎంత అని అన్నారు..ఇళ్ల పథకానికి ఇందిరమ్మ పేరు పెడితే కేంద్రం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని అన్నారు బండి సంజయ్. అవసరమైతే తాము ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు జారీ చేస్తామని సంజయ్ అన్నారు. రాజకీయ కక్షసాధింపు చర్యలు మంచివి కావంటూ పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలను విలేకరులు ప్రస్తావించగా.. మా ప్రభుత్వం ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదన్నారు.

# పద్మ పురస్కారాల్లో తెలంగాణకు అవమానం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పద్మ పురస్కారాలు అందుకున్న తెలుగు వారిని అభినందిస్తూనే తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, పద్మ పురస్కారాల విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపిందని రేవంత్ అన్నారు. ప్రజా గాయకుడు గద్దర్, ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య, రచయిత గోరటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు వంటి ప్రముఖులకు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినా కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకపోవడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించడమేనని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. 139 మందికి పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కనీసం ఐదు పురస్కారాలు కూడా ప్రకటించకపోవడంపై రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాయాలనే యోచనలో సీఎం రేవంత్ ఉన్నట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పద్మ అవార్డులకు ఎంపికైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# వారం రోజుల్లో.. నలుగురు రైతుల ఆత్మహత్య

తరువాయి భాగం

కంది పంటలు సాగుచేశాడని, దిగుబడులు సరిగా రాకపోవడంతో నష్టపోయాడని స్థానికులు తెలిపారు. అతనికి ఇచ్చోడ ఎస్‌బీఐలో రూ.2.20 లక్షల అప్పుతో పాటు మరో రూ.3 లక్షల వరకు బాకీలు ఉన్నాయని వెల్లడించారు.

**ప్రభుత్వం ఏం చేస్తోంది: హరీష్ రావు**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలో రైతు మామిళ్ళ నరసయ్య అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విచారకరమని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే గడిచిన వారం రోజుల్లో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. రైతుల మరణ మృదంగం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఏం చేస్తున్నట్లు? అని సీరియస్ అయ్యారు. కాంగ్రెస్ పాలనలో రైతన్నకు భరోసా లేక మనోధైర్యం కోల్పోతున్నారని, అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు కాంగ్రెస్ పార్టీ సున్నం పెడుతున్నదని విమర్శించారు. నమ్మి ఓటేసిన పాపానికి నట్టేట ముంచి, నమ్మక ద్రోహం చేస్తున్నదని తీవ్ర ఆరోపణలు చేశారు. రుణమాఫీ పూర్తిచేసినట్లు రంకెలేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతులకు ఏమని సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఆ రైతు కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఆత్మహత్యలు వద్దు.. బతికుండి కొట్లాడుదామని సూచించారు.

# త్రిపుర గవర్నర్ ఫోన్ ట్యాప్!



తరువాయి భాగం

గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి ఫోన్ కూడా ట్యాపింగ్ కు గురైనట్లు విచారణలో పోలీసులు గుర్తించారు.

బీజేపీ సీనియర్ నేత, త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి ఫోన్‌ను నవంబర్ 2023లో 15 రోజుల పాటు ట్యాప్ చేసినట్లు తాజాగా గుర్తించారు. దర్యాప్తులో భాగంగా ఇంద్రసేన రెడ్డి పీఏను విచారించిన సమయంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఇంద్రసేనరెడ్డి త్రిపుర గవర్నర్‌గా ఉన్న విషయం తెలిసిందే. అక్టోబరు 19, 2023లో ఇంద్రసేన రెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆ తర్వాతే ఆయన ఫోన్ ట్యాప్ చేయడం గమనార్హం.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి నేతలపైనే నిఘా పెట్టినట్టు భావించారు. అధికారుల దర్యాప్తులో బీజేపీకి సంబంధించి నాయకుల పేర్లు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ప్రస్తుతం త్రిపుర గవర్నర్‌గా ఉన్న ఇంద్రసేనరెడ్డి ఫోన్‌ను కూడా రెండు వారాల పాటు ట్యాపింగ్ చేసినట్టు అధికారులు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా ఆయన పీఏను కూడా అధికారులు విచారించారు. ఇంద్రసేన రెడ్డికి సంబంధించిన అన్ని వ్యవహారాలను పీఏ చూస్తున్న నేపథ్యంలో.. ఆయనను ఇందులో సాక్షిగా చేర్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గతంలోనే ఈ వ్యవహారానికి సంబంధించి ఇంద్రసేన రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదుచేసి.. దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అయితే, గవర్నర్‌గా ఉన్న సమయంలో ఇంద్రసేన రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వెనక ఉన్న అసలు ఉద్దేశం ఏంటి అనేదానిపై పూర్తిస్థాయిలో విచారణ జరగనుంది. తెలంగాణలో ఇప్పటి వరకు దాదాపు 300 మంది రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, రియల్ఎస్టేట్ వ్యాపారులు, సినీ ప్రముఖుల ఫోన్‌లు ట్యాప్ చేసినట్లు ఒక ప్రాథమిక అంచనాకు వచ్చారు. అయితే, దీనిపై లోతైన దర్యాప్తు చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని పోలీసులు భావిస్తున్నారు.

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు దాదాపు 3వందల మంది ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేశారనే ఆరోపణలున్నాయి. కాంగ్రెస్, బీజేపీతో పాటు బీఆర్ఎస్ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సమాచారం. అంతేకాక పలువురు జర్నలిస్టులు, మీడియా అధిపతులు, కేంద్ర మంత్రుల ఫోన్లపై కూడా నిఘాపెట్టారనే ఆరోపణలున్నాయి. వీటని నిగ్గు తేల్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఎస్ఐబీలో హార్డ్ డిస్కులను మాయం చేయడంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నిజమేనని అనుమానాలు తలెత్తాయి. అయితే కేంద్ర పెద్దల ఫోన్లను కూడా ట్యాప్ చేశారనే ఆరోపణలపై బీజేపీ ఆగ్రహంతో ఉంది. కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తోంది. ఒకవేళ ఈ కేసును సీబీఐకి అప్పగిస్తే బీఆర్ఎస్ నేతలకు ఇబ్బందులు తప్పకపోవచ్చు.





# పెట్టుబడులే రియల్ గ్రోత్‌కు ఇంధనం

## రియల్ ఎస్టేట్ రంగాన్ని ఊరిస్తున్న దావోస్ పెట్టుబడులు

**హైదరాబాద్ కేంద్రంగా విస్తరణకు ముందుకొచ్చిన బడా కంపెనీలు**

**లక్షలాది పెట్టుబడులతో చిగురిస్తున్న రియల్ ఎస్టేట్ ఆశలు**

**తెలంగాణకు దావోస్ వేదిక రూ. 1.78లక్షల కోట్ల పెట్టుబడులు**

**విశాలభారతి, హైదరాబాద్ :**

పెట్టుబడులే రియల్ ఎస్టేట్ రంగానికి ఇంధనంగా పనిచేస్తాయి. ఫలానా చోట కంపెనీలు వస్తున్నాయంటే ఆ ప్రాంతంలో చుట్టూ పక్కల భూముల క్రయవిక్రయాలు పెరుగుతాయి. అందులోనూ అంతర్జాతీయ స్థాయి కంపెనీలు వస్తున్నాయంటే దేశీయ పెట్టుబడి దారులంతా అక్కడే వాలిపోతారు. దీంతో స్థానికంగా రియల్ ఎస్టేట్ రంగంలో వినూత్న రీతిలో అభివృద్ధి చెందుతుంది. ముఖ్యంగా రెసిడెన్షియల్, కమర్షియల్ సెగ్మెంట్లలో క్రయవిక్రయాలు ఒక్కసారిగా పెరుగుతాయి. అలా స్థానికంగా కంపెనీలు ప్రారంభించే కార్యకలాపాలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి ప్రజల కొనుగోలు సామర్థ్యాన్ని నిర్దేశించడంలో పెట్టుబడులు ఎంతగానో సహకరిస్తాయి. ఈవిధంగా దావోస్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం చేజిక్కించుకున్న రూ. 1.78లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో ఆశలు చిగురించేలా చేస్తున్నాయి. గడిచిన ఏడాది కాలంగా నేలచూపులు చూస్తున్న రియల్ ఎస్టేట్ రంగానికి ఇదొక తాజా పెట్టుబడుల ఆకర్షణ సరికొత్త ఉత్సాహాన్ని పెంచుతుందని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు అభిప్రాయం వ్యక్తమైతుంది.

గడిచిన పదేళ్ల కాలంగా తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన కంపెనీలతో రియల్ ఎస్టేట్ రంగం ఊహించని స్థాయిలో పెరిగింది. హైదరాబాద్ కేంద్రంగా లక్షలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి, రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టారు. ముఖ్యంగా మంచి జీతభత్యాలతో ఉద్యోగ అవకాశాలు లభించడంతో సొంతింటి కలను సాకారం చేసుకునే అవకాశం దొరికింది. నగరంలో గడిచిన పదేళ్లలో లక్షలాది యూనిట్లు విక్రయించారు. అదే సమయంలో భూముల ధరలు విపరీతంగా పెరిగేలా చేసింది. ఇలా నగరంలో గడిచిన ఐదేళ్ల క్రితం ఎకరం వంద కోట్ల రూపాయలకు అమ్ముకునే స్థాయికి రియల్ ఎస్టేట్ రంగం ఎదిగింది. దీనంతటికి హైదరాబాద్ కేంద్రంగా వచ్చిన పెట్టుబడులు, మెరుగుపడిన మౌలిక వసుతులతో నగరం నలువైపులా పారిశ్రామిక కారిడార్లు అందుబాటులోకి వచ్చాయి.

### డేటా సెంటర్లతో రియల్ గ్రోత్...

హైదరాబాద్ కేంద్రంగా బడా ఐటీ కంపెనీలు డేటా సెంటర్ల విస్తరణకు ముందుకు వచ్చాయి. దీంతో ఐటీ ఉద్యోగాల మరిన్ని పెరగనున్నాయి. ఈ క్రమంలో అమెజాన్, టిల్మాన్, ఉర్సా, CrtlS, Sify వంటి కంపెనీలు కొత్త సౌకర్యాలతో హైదరాబాద్ కేంద్రంగా విస్తరణకు ముందుకు వచ్చాయి. సౌర ఫలకలు, రాకెట్ల తయారీ, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటీరియర్ డిజైన్, యూఏవీల తయారీ వంటి అత్యాధునిక రంగాలలో కూడా రాష్ట్రం గణనీయమైన పెట్టుబడులను దక్కించుకున్నది. ఇతర ముఖ్యమైన పరిణామాలలో ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కులలో పెట్టుబడులు ఉన్నాయి. రామ్‌కీ గ్రూప్, ఎంటీఏస్ గ్రూప్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ పార్కులు, డ్రై పోర్ట్‌లు టౌన్‌షిప్‌ల రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. యూనిలీవర్ రెండు తయారీ యూనిట్లకు అంగీకరించడంతో వ్యవసాయాన్ని ఎదుర్కొనే పరిశ్రమలలో రాష్ట్రం కూడా అగ్రగామిగా ముందుకు సాగింది. విస్తృతమైన క్లస్టరింగ్, మెరుగైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్, సుస్థిరతమైన అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ఉండటం కూడా రియల్ ఎస్టేట్ రంగానికి కలిసి రానుంది. దీంతో హైదరాబాద్ కేంద్రంగా డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రిక్ వెహికల్స్, సెమీకండక్టర్లలో వైవిధ్యమైన పెట్టుబడి అవకాశాలతో సాఫ్ట్‌వేర్, ఫార్మా, ఉత్పత్తి రంగాల్లో మరింత బలోపేతం కానున్నాయి. దీంతో రియల్ ఎస్టేట్ రంగంలోని వైవిధ్యమైన పోర్ట్ పోలియోతో మరింత వృద్ధి చెందనుంది.

### నగరం నలువైపులా విస్తరించే ప్రణాళికలు అవసరం

అయితే గత ప్రభుత్వాల తరహాలో నగరంలో ఒకే ప్రాంతానికి పారిశ్రామికాభివృద్ధిని కేంద్రీకృతం కాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా వెస్ట్రన్ సిటీలో ఉన్న ఐటీ కారిడార్‌తో ఆ ప్రాంతం ఇరుకైపోయింది. ఇబ్బడిముబ్బడిగా పెరిగిన కంపెనీలతో ఆ ప్రాంతం నిత్యం ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కొంటుంది. ముఖ్యంగా భారీగా స్తంభించే ట్రాఫిక్ తీవ్రత, విపరీతమైన జనసంచారంతో ఆ ప్రాంతం పద్మవ్యూహంలో చిక్కుకున్నది. దీంతో గడిచిన పదేళ్లలో కేవలం ఐటీ కారిడార్‌లోనే భారీ స్థాయిలో పెట్టుబడులు వచ్చాయే తప్పా... నగరం మిగిలిన ప్రాంతాలన్నీ సాధారణ స్థాయి అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో ఆయా ప్రాంతాలు అభివృద్ధిలో వెనకబడే ఉన్నాయి. అందుకే కొత్త ప్రభుత్వమైన కనీసం నగరం నలువైపులా అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం కూడా అవుటర్ రింగు రోడ్డు విస్తరించి ఉన్న ప్రాంతాలను పారిశ్రామిక కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రణాళికలను అమలు చేయాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వం ఆ దిశగా ఇప్పటివరకు అడుగులు కూడా వేయలేదు. మళ్లీ గత ప్రభుత్వాల తరహాలోనే కేవలం ఫోర్త్ సిటీ పేరిట పెట్టుబడులను ఒకే ప్రాంతానికి కేంద్రీకృతం చేసేలా పాలసీ విధానాలను అమలు చేయడం ఇప్పుడు కొంత ఆందోళన కలిగిస్తోంది. అవుటర్ రింగు రోడ్డు, కొత్తగా వచ్చే రీజనల్ రింగు రోడ్డు మధ్య ఉండే ప్రాంతాలను రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రీయల్ జోన్లుగా ఆధునీకరించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాల్సి ఉంది.




**పెట్టుబడులతో చిగురిస్తున్న ఆశలు...**

దావోస్ వేదికగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం రూ. 1.78లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఐటీ శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బృందం చేసిన పెట్టుబడుల పర్యటనతో తెలంగాణ వేదికగా రియల్ ఎస్టేట్ ఆశలు చిగురించేలా చేశాయి. ప్రధానంగా హైదరాబాద్ వేదికగా వందల కోట్ల పెట్టుబడులు నగర రియాల్టీకి కొత్త బూస్టప్ నిచ్చాయి. రాష్ట్రంలో పుష్కళమైన నైపుణ్యత కలిగిన మానవ వనరులు, బలమైన మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల విధానాలలతో ఐటీ, పునరుత్పాదక ఇంధనం, ఏరోస్పేస్, వ్యవసాయం వంటి కీలక రంగాలలో పెట్టుబడులతో కంపెనీలు ముందుకు వచ్చాయి. స్థిరమైన అభివృద్ధి, ఆవిష్కరణ, ఉద్యోగ సృష్టికి తెలంగాణ నిబద్ధతను నొక్కి చెప్పారు. ఈ పెట్టుబడులు ప్రపంచ వ్యాపారాలకు ప్రముఖ గమ్యస్థానంగా తెలంగాణ స్థానాన్ని నిలుపుకున్నది. దీంతో రాష్ట్రం సరికొత్త అవకాశాలను సృష్టించుకునే వీలు కలిగింది. ఈ ప్రాజెక్టులు వేలాది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తాయని, ఆర్థిక, పారిశ్రామిక వృద్ధికి కేంద్రంగా తెలంగాణ స్థానం మరింత బలోపేతమైంది.

### కీలక పెట్టుబడులు:

- యూనిలీవర్: కామారెడ్డిలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ప్లాంట్.
- హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, విప్రో: IT క్యాంపస్‌ల విస్తరణ, వేలాది కొత్త ఉద్యోగాలకు హామీ
- అమెజాన్ వెబ్ సర్వీసెస్, CtrlS: డేటా సెంటర్లలో మొత్తం ₹70,000 కోట్ల పెట్టుబడులు.
- సన్ పెట్రోకెమికల్స్: రూ. 45,500 కోట్ల పెట్టుబడి
- మేఘా ఇంజనీరింగ్: 2,000 మెగావాట్ల పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్, వెల్‌నెస్ సెంటర్‌లో రూ. 15,000 కోట్ల పెట్టుబడి.
- మైత్రా ఎనర్జీ: సోలార్ ఫలకలు, మాడ్యూల్ తయారీలో ₹7,000 కోట్ల పెట్టుబడి.



**నగరంలో మరిన్ని పారిశ్రామిక వాడలు...**

కొత్తగా వచ్చే పెట్టుబడులతో నగరంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా ప్రస్తుతం ఉన్న పారిశ్రామిక వాడల విస్తీర్ణం మరింత పెరగనుంది. ప్రస్తుతం ఐటీ రంగం కేంద్రీకృతమైన వెస్ట్ సిటీ నగరం నలువైపులా విస్తరించే అవకాశం ఏర్పడుతుంది. ప్రస్తుతం ఆదిభట్ల, పోచారం వంటి ప్రాంతాలు ఐటీ కేంద్రాలు మారుతుండగా... కొత్తగా వచ్చే ఫోర్త్ సిటీ, నగరం నలువైపులా విస్తరించే ఇతర పరిశ్రమలతో ఇండస్ట్రీయల్ జోన్లతో కళకళలాడనుంది. ఇక నగరానికి రీజనల్ రింగు రోడ్డు వలన హైదరాబాద్ చుట్టూరా పారిశ్రామిక వాడలతో హైదరాబాద్ మరింత ఉన్నత స్థానానికి చేరుకోనుంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
26.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఓటుతోనే ప్రజాస్వామ్యం బలోపేతం

**ఆమనగల్లు, విశాల భారతి :**
ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఎన్నికల ప్రక్రియ ఎంతో కీలకమని అర్హులైన యువత తమ బాధ్యతగా భావించి ప్రతీ ఎన్నికల్లో ఓటు వేయాలని అధికారులు సూచించారు. శనివారం జాతీయ ఓటు హక్కు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల తహసిల్దార్ కార్యాలయం,లో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ఎన్నుకునేందుకు ఎంతో విలువైన ఓటు హక్కు వజ్రాయుధం అని, 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకుని వినియోగించుకునేందుకు యువత ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.



## మానవునికి ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం

**ఆమనగల్లు, విశాల భారతి :**
సమాజంలో ప్రతి మానవుడికి దైవభక్తితో పాటు ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసర పడుతుందని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం కడ్తాల మండలంలోని శ్రీ శ్రీ శ్రీ భూనీల చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలాది ఆంజనేయులు ఆధ్వర్యంలో పాలకమండలి బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా హాజరై మాట్లాడుతూ వచ్చేనెల ఫిబ్రవరి 8న శ్రీశ్రీశ్రీ బూనీల చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆలయ కమిటీతో గ్రామ పెద్దలతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆలయ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని చర్చించడం జరిగిందని తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రస్తుత సాంకేతిక జీవనంలో మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక చింతన మనిషికి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ చేకూరి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ గూడూరి శ్రీనివాస్ రెడ్డి, గురిగల్ల లక్ష్మయ్య, గ్రామ పెద్దలు వెంకటరెడ్డి, జగత్ రెడ్డి, యాదయ్య గౌడ్, యాదగిరిరెడ్డి, రవీందర్ రెడ్డి, అశోక్, సాయి రెడ్డి, హనుమా నాయక్, పాండు, శ్రీధర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం

**ఆమనగల్లు, విశాల భారతి :**
ఆమనగల్లు పట్టణంలోని శ్రీ కంఠమహేశ్వర దేవాలయంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఈనెల 30,31 తేదీలలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ సీఈవో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని కలిసి కంఠమహేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమానికి ఆహ్వానిస్తూ గౌడసంఘం నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కంఠమేశ్వర దేవాలయ చైర్మన్ చుక్కల్లాజి గౌడ్, దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు పల్లి నారాయణ గౌడ్ దూసకంటి యాదయ్య గౌడ్,దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గంగా రవీందర్ గౌడ్ , ఆమనగల్లు మున్సిపాలిటీగౌడ సంఘం అధ్యక్షులు గజ్జ వెంకటయ్య గౌడ్ , గౌరవాధ్యక్షురాలు గజ్జ యాదమ్మ, దేవాలయ కమిటీ ఆర్థిక కార్యదర్శి గజ్జ పెద్ద బాలకృష్ణ గౌడ్, ఆమనగల్లు మండల గౌడ సంఘం అధ్యక్షులు చుక్క నిరంజన్ గౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటీ గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గోదా సతీష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేన జిల్లా రూరల్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, నరసింహ, గుండ్రాతి నరేష్ గౌడ్, గజ్జ కేశవులుగౌడ్,గజ్జ నిరంజన్, గజ్జ కుమార్ గౌడ్, ముకురాల శివ,గజ్జ అల్లాజి,పల్లె శ్రీధర్,గజ్జ మోహన్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్

- **హామీలు అమలు చేయడంలో కాలక్షేపాపం చేస్తున్న కాంగ్రెస్**
- **కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్**

**ఆమనగల్లు, విశాల భారతి :**
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును రాజ్యాంగ బద్ధంగా డా. బి ఆర్ అంబేద్కర్ కలిపించారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి , బడుగు బలహీన వర్గాల అభ్యతున్నతికి అంబేద్కర్ పాటుపడ్డారని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తామని అర్హులైన పేదలకు కాకుండా కాంగ్రెస్ నేతలకు ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు పేరిట ఇల్లు భూమి లేని వారికి, ప్లాటు ఉన్న పెదలందరికి ఇవ్వకుండా కాలక్షేపాపం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ కోసం కాంగ్రెస్ ఆడుతున్న నాటకమన్నారు. గ్రామ సభలు అని నిర్వహించి పోలీసుల ఆధీనంలో ప్రజలను బంధించి గ్రామ సభలు నిర్వహిస్తున్నారని దీనిని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అర్హులైనప్పటికి కేవలం 20 శాతం మందికే అప్లికేషను తీసుకున్నారని అవి కూడా ఇస్తారో లేదో తెలియదని కాంగ్రెస్ కాలక్షేపం చేస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి మండలానికి ఒక్కొక్క గ్రామానికి పైలెట్ ప్రాజెక్ట్ గా మంజూరు చేస్తానని చెప్పడంలోనే ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు రైతు బంధు ఇవ్వకుండా ఒక్కో ఎకరానికి 17500 బాకీ ఉందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మి నరసింహ రెడ్డి, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్, మాజీ ఎంపీటీసీ లు లచ్చిరామ్ నాయక్, చంద్రమౌళి, విజయడైరీ BMC మాజీ చైర్మన్ గుర్క కృష్ణయ్య యాదవ్, BRS నాయకులు గంప శ్రీను, కదారి రామకృష్ణ, లయక్ అలీ, జోగు వీరన్న, కంబాల పల్లి అంజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు







## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజాపాలన

- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
- **గ్రామసభల ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తిస్తాం**
- **మున్సిపల్ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధుల మంజూరు**
- **20 ఏండ్ల కళ నెరవేర్చిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**ఇబ్రహీంపట్నం , విశాల భారతి**
ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గ్రామసభల ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా అన్ని వార్డులలో మౌలిక వసతులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శనివారం పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలోని తట్టి అన్నారం, కుంట్లురు పలు వార్డులలో పలు రకాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డితో కలిసి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తట్టి అన్నారం వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేని మున్సిపాలిటీ, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఏడాదిలోనే వేల కోట్లతో ఎంతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. గత పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గడిచిన పదేళ్లలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే చిత్త శుద్ధితో నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వార్డులో అభివృద్ధి వేగవంతంగా పరుగులు పెడుతోందన్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. నిజమైన అర్హులకు ఇవ్వాలనే సంకల్పంతో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. మున్సిపాలిటీకి రూ.50 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, వైస్ చైర్మన్ చామా సంపూర్ణ విజయశేకర్ రెడ్డి, కమిషనర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరచారి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 'బీజేపీ బలోపేతమే లక్ష్యం'

**తుర్కయంజాల్, విశాలభారతి:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతాపార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. బీజేపీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఎలిమినేటి నర్సింహారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డిని బొక్క నర్సింహారెడ్డిసహా పలువురు నేతలు అభినందించి, సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బొక్క నర్సింహారెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోదీ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగుస్థాయికి చేరవేసేందుకు కృషి చేయాలన్నారు. బీజేపీలో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. బలహీనవర్గాల నుంచి వచ్చిన మోదీని ప్రధానిని చేసిన ఘనత బీజేపీదని పునరుద్ఘాటించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రామ్‌నాథ్ కోవింద్ వంటి నాయకులను బీజేపీ అగ్రశ్రేణిలో నిలబెట్టిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బీజేపీకి మెజార్టీ ఓట్లు వచ్చాయని, నూతన కార్యవర్గం కష్టపడి పనిచేసి వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడి తుర్కయంజాల్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోరెడ్డి అర్జున్‌రెడ్డి, పోరెడ్డి నర్సింహారెడ్డి, కొత్త రాంరెడ్డి, బచ్చిగళ్ల రమేష్, కందాల బలదేవరెడ్డి, కొండ్రు పురుషోత్తం, పలుస శ్రవణ్‌గౌడ్, అర్జున్‌గౌడ్, బండారి రణధీర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బాలకృష్ణ గౌడ్, దార వెంకటేశ్, శివగౌడ్ పాల్గొన్నారు.




## 'అర్హులందరికీ సంక్షేమ పథకాలు'

**తుర్కయంజాల్, విశాలభారతి:**
అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పునరుద్ఘాటించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన భవనాన్ని మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇంజాపూర్ ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసింది తానేనన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం మరిన్ని మౌలిక సదుపాయల కల్పనకు శ్రీకారం చుడతామన్నారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క అర్హుడూ అందిపుచ్చుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండటమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో 20వేల ఇళ్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, పెన్షన్లు అర్హులందరికీ అందిస్తామన్నారు. అర్హతను బట్టి వైట్, పింక్ రేషన్ కార్డులు మంజూరు చేయాలని అధికారులకు రంగారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, కౌన్సిలర్లు బొక్క రవీందర్‌రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్‌రెడ్డి, కొశికె ఐలయ్య, నాయకులు బొక్క వంశీధర్‌రెడ్డి, మహ్మద్ గౌస్, డా.రాగ్యానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాల్టా ! ఉల్టా పల్టా !!

- **కొత్తకొండ గుట్ట పరిసరాల్లో యదేచ్చగా మట్టి దందా**
- **అధికారులే నా మనుషులు నాకేం కాదు**
- **అధికారులకు తెలిసే దందా జరుగుతుందా ?**

**విశాలభారతి, భీమదేవరపల్లి**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో రోజు రోజుకు మట్టి, మొరం దందా చెలరేగిపోతుంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో యథేచ్చగా మట్టిని తవ్వుతూ డబ్బులు సంపాదిస్తున్నారు కొందరు వ్యక్తులు. మండలంలోని కొత్త కొండ గుట్ట పరిసర ప్రాంతాల నుండి యథే



చ్చగా మొరం మట్టి రవాణా చేస్తున్నారు. సంబంధిత అధికార యంత్రంగానికి తెలిసి జరుగుతుందా లేదా అనేది ప్రశ్నార్థకం ? రాత్రి, పగలు మట్టి రవాణా చేస్తూ మైనరు బాలుడితో జేసీబీ నడిపిస్తూ గొల్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని ప్రశ్నిస్తే అధికారులే నా మనుషులు ఎవరికి చెప్పిన నాకేం కాదు అని బదులిచ్చిన వైనం. కొత్తకొండ గుట్ట పరిసరాల శివార్లలో ఎక్కువగా అక్రమ మట్టి రవాణా చేస్తూ వాల్టా చట్టాన్ని ఉల్టా పల్టా చేస్తూ, తూట్లు కొడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.




## యుఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య

**విశాలభారతి, భీమదేవరపల్లి**
భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ మహనీయుల చరిత్రతో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతులమీదుగా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మహనీయుల చరిత్రతో క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమని, విద్యార్థి సంఘాలు మహనీయుల స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాలోత్ రాజేష్ నాయక్ తో పాటు టౌన్ సెక్రటరీ రాకేష్, ప్రవీణ్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సమిష్టి కృషి డెయిరీ సక్సెస్ మంత్రం

- **ముల్కనూర్ మహిళా డెయిరీని సందర్శించిన ఫ్రెంచ్ బృందం**

**భీమదేవరపల్లి, విశాల భారతి**

మహిళల సమిష్టి కృషితో దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన ముల్కనూర్ మహిళా సహకార డెయిరీని 50 మంది ఫ్రెంచ్ నేషనల్స్ డెయిరీ బృందం శనివారం సందర్శించారు. ఇందులో భాగంగా డెయిరీ వల్ల సభ్యులకు కలిగే లాభాలు, సబ్సిడీ, పాడి పశువుల సంరక్షణ సేవలు తెలుసుకున్నారు. అనంతరం డెయిరీ ప్లాంట్ ప్రాసెసింగ్ విభాగం సందర్శించి, పాల పరీక్షా పద్ధతులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళల సమిష్టి కృషి డెయిరీ సక్సెస్ మంత్రమని కొనియాడారు. గేదెల వద్ద నుండి పాలు తీయు విధానము, గడ్డి విత్తనాల సాగు విధానం తిలకించారు. ఫ్రెంచ్ బృందానికి డెయిరీ ఉద్యోగ బృందం స్వాగతం పలికి పని విధానాన్ని వివరించారు.



# జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమంలో తహశీల్దార్

**ఇల్లంతకుంట, విశాల భారతి**

స్థానిక ఇల్లందకుంట కేంద్రంలో ఓటర్ అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోలిపాక రాణి పాల్గొని మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు నమోదు చేసుకొని, నమోదైన ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరినారు.



# బీజేపీలో చేరిన బిఆర్ఎస్ నేత సిద్ధమల్ల రమేష్

- **కండువా కప్పి ఆహ్వానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**విశాలభారతి, భీమదేవరపల్లి**

బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత సిద్ధమల్ల రమేష్ ను శనివారం కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి సిద్ధాంతాలకు ప్రభావితమై పార్టీలో చేరినట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పైడిపెల్లి పృథ్వి రాజ్ గౌడ్, గందు సారయ్య పాల్గొన్నారు.

# ఈనెల 30,31న సర్వాయి పాపన్న గౌడ్, హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

**ఆమనగల్లు, విశాల భారతి :**



ఈనెల 30,31 తేదీలలో హనుమాన్, సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేన జిల్లా రూరల్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ కంఠమహేశ్వర దేవాలయంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టపాన కార్యక్రమంలో ముఖ్య అతిధులు,ఆయా ప్రజాప్రతినిధులు,నియోజకవర్గ, జిల్లా నాయకులు హాజరుతారని కావున గౌడ కులస్తులు గౌడ సంఘం, పాపన్న యువసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్ని కోరారు.



# బొందుగుల మల్లమ్మ భౌతిక దేహానికి నివాళులు

- **బిఆర్ఎస్ నాయకులు**

**దేవరుప్పుల, విశాల భారతి**

దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొందుగుల యాకయ్య తల్లి బొందుగుల మల్లమ్మ (80) శుక్రవారం రాత్రి తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ శనివారం వారి ఇంటికి వెళ్ళి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, కొల్లూరి సోమయ్య, నాయకులు ఏల సుందర్,జోగు సోమనర్సయ్య,సుడిగేల హనుమంతు,గండిపెల్లి యాకయ్య,తాటిపెల్లి మహేష్,శీల తిరుమలేష్,లకవాత్ లాలు, భాషిపాక అబ్బయ్య,అంజయ్య,చింత పరుషరాములు,కారుపోతుల గిరి,ఉప్పుల సామ్రాట్, తదితరులున్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళం

**ఆమనగల్లు, విశాల భారతి :**



తలకొండపల్లి మండలం పోతురాజు కుంట తండాలో ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి శనివారం రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ రూ.50వేలు విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణానికి సహాయం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు చేసిన వినతికి స్పందించి విరాళం అందించారు. మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ నాయకులు రవి, రవీందర్,రమేష్ పాల్గొన్నారు.

# రెండు పి.డి.ఎస్.యు రాష్ట్ర కార్యవర్గాల విలీన సభ కరపత్రం ఆవిష్కరణ

**సూర్యాపేట, విశాల భారతి**



ఈ నెల 28న ఖమ్మంలో జరిగే రెండు పి.డి.ఎస్.యు రాష్ట్ర కార్యవర్గ విలీన సభ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి.డి.ఎస్.యు) ఉస్మానియా యూనివర్సిటీలో పురుడోసుకొని నేడు దేశవ్యాప్తంగా పీడిత విద్యార్థుల పక్షాన పోరాడుతుందని, 50 సంవత్సరాల సుదీర్ఘ పోరాట వారసత్వం పి.డి.ఎస్.యు రాజ్యం, పాలక ప్రభుత్వాలు ఎంతటి నిర్బంధం ప్రయోగించినా ఎప్పటికప్పుడు వాటికి సవాలు విసురుతు తన ప్రత్యేకతను చాటుకుంటూనే ఉందని తెలిపారు. దేశ విప్లవ విద్యార్థి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిందని, జార్జిరెడ్డి త్యాగం, జంపాల చంద్రశేఖర ప్రసాద్ అమరత్వం అమరవీరుల అంకితభావం అశేషమైన పీడిత విద్యార్థి లోకాన్ని నేటికీ కదిలిస్తూనే ఉందని, వీరి ఆశయ సాధనలో నిన్నటి వరకు విడివిడిగా కొనసాగిన రెండు పి.డి.ఎస్.యు సంస్థలు నేడు ఐక్యమవ్వడాన్ని అనేకమంది ప్రగతిశీల విద్యార్థి అభిమానులు, విద్యావేత్తలు, మేధావులు,విద్యార్థులు హర్షిస్తున్నారని తెలిపారు. ఈ కలయిక పటిష్టమైన విప్లవ విద్యార్థి ఉద్యమానికి తోడ్పాటునందిస్తుందని ప్రకటిస్తున్నామని, పి.డి.ఎస్.యు తెలుగు నేల పైన అనేక ప్రతికూలమైన పరిస్థితులను ఎదుర్కొంటూ ధైర్యంగా నిలబడుతూ ఢిల్లీ, పశ్చిమబెంగాల్, ఒడిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, అస్సాం తదితర రాష్ట్రాలకు విస్తరించి తన కార్యచరణను మొదలుపెట్టిందన్నారు. దేశ విప్లవ విద్యార్థి ఉద్యమంలో ఇదొక చారిత్రాత్మకమైన పరిణామం అని, ప్రగతిశీల విద్యార్థుల ఐక్యత నేడు అనివార్యంగా ముందుకోస్తుందని, ఈ చారిత్రక సందర్భంలో రెండు విప్లవ విద్యార్థి స్రవంతులు ఐక్యమవుతున్నాయని, పి.డి.ఎస్.యు వరకే పరిమితం కాకుండా దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాలతో భవిష్యత్తులో ఐక్యమవ్వడానికి ప్రయత్నిస్తుందన్నారు. దీని ద్వారా మరింత బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తుందని, సమరశీల పోరాటాలను చేస్తుందని,ఈ ఐక్యతను విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు అన్ని వర్గాల ప్రజలు సాదరంగా ఆహ్వానించి జనవరి 28 ఖమ్మంలో జరిగే విలీన సభను జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు కాలేజీ విద్యార్థి నాయకులు మానస, పావని, సంధ్య, లావణ్య,శైలజ, స్వప్న, మహేష్, పవన్, వినయ్, నవీన్, లక్ష్మణ్,సాయిరాం,శ్రీధర్ పాల్గొన్నారు.



# బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**ఆమనగల్లు, విశాల భారతి :**

ఆమనగల్లు మండలం శంకర్ కొండ తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దయ్యాల బోడు తాండకు కత్వా వాగు వంతెన నుంచి దయ్యాల బోడు తాండ వరకు సుమారు 500 మీటర్ల దూరం వరకు బీటీ రోడ్డు లేక గిరిజన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో తాండ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేసి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి దయ్యాల బోడు తాండకు బీటీ రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీను, నవీన్, రాజేష్, విజయ్, పాండు తదితరులు పాల్గొన్నారు.




# గూడ్స్ వెహికల్స్ లో ప్యాసింజర్స్ నిషేధం

- **ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం**

**సూర్యాపేట, విశాల భారతి**

ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద గూడ్స్ వెహికల్స్ లో ప్యాసింజర్స్ తరలించకూడదని అనే అంశంపై వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గూడ్స్ వెహికల్స్ లో ప్యాసింజర్లను తరలిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ ఒక్కరూ వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ను తప్పకుండా ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. నియమాలను పాటించకుండా వాహనాలను ఒవర్ టేక్ చేయరాదని చెప్పారు. పాదచారులు జీబ్రా క్రాసింగ్ లైన్ల మీదుగా మాత్రమే రోడ్డు దాటాలని తెలిపారు. మోటార్ వెహికల్ యాక్ట్ రూల్స్ ప్రకారం విధులు సక్రమంగా పాటించాలని సూచించారు.




# ఐదేళ్లలో అమీన్ పూర్ మున్సిపాలిటీని అగ్ర స్థానంలో నిలిపాం

- **మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి**

ప్రజలు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గత ఐదు సంవత్సరాల కాలంలో అమీన్ పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపామని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అతిపెద్ద గ్రామపంచాయతీగా ఉన్న అమీన్పూర్ గ్రామం మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం తొలి పాలకవర్గానికి చైర్మన్గా ఎన్నిక కావడం తన అదృష్టంగా పేర్కొన్నారు. నాటినుండి నేటి వరకు నిరంతరం ప్రతి వార్డు అభివృద్ధి లక్ష్యంగా పని చేశామని తెలిపారు. నిరంతరం ప్రజల నుండి సమస్యలను సేకరిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేశామని పేర్కొన్నారు. ప్రధానంగా ప్రతీ కాలనీలో సిసి రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువలు నిర్మించి ఇంటింటికి రక్షిత మంచినీరు అందించామని తెలిపారు. బీరంగూడ కమాన్ నుండి ఇష్టారెడ్డిపేట మీదుగా ఓఆర్ఆర్ వరకు 100 అడుగుల రహదారిని విస్తరించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిలో అన్నిత్యం అండగా నిలుస్తూ. ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున నిధుల కేటాయింపునకు సహకారం అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ మున్సిపల్ అభివృద్ధికి తనవంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఐదేళ్లపాటు పాలకవర్గం సజావుగా సాగడానికి సహకరించిన ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత లివర్ స్క్రీనింగ్ టెస్ట్

- **ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు**

**కూకట్ పల్లి,విశాలభారతి:**

కెపిహెచ్బి కాలనీ వసంత నగర్ లోని రెనోవా హాస్పిటల్ వారి సౌజన్యంతో మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత లివర్ స్క్రీనింగ్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా టెస్ట్ల గురించి వాటి ప్రత్యేకతలు గురించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు ఈ టెస్టులు గురించి వాటి వివరాలు తెలిపి లివర్ ఏ విధంగా ఉంటుంది ఆ అవయవానికి సంబంధించి డాక్టర్లు క్లుప్తంగా ఎమ్మెల్యేకి వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఇలాంటి టెస్టులు ప్రస్తుతానికి ఎక్కడ అందుబాటులో లేదని ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు మందలపు సాయిబాబా చౌదరిని అభినందించారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మందికి పైగా హాజరయ్యి లివర్కు సంబంధించిన టెస్టులు చేపించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న గోరే,కాలనీవాసులు శ్యామలరాజు,కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, రత్నాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
26.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఓటర్ ప్రతిజ్ఞ ర్యాలీ



భీమదేవరపల్లి, విశాలభారతి

జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా శనివారం ఉదయం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించినట్లు భీమదేవరపల్లి మండల తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్య మనుగడ కొనసాగుతుందని అన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది

- ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి

దేవరుప్పల, విశాల భారతి

జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బందితో కలిసి ఓటు తహసిల్దార్ మహిపాల్ రెడ్డి హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఎన్నికలలో మంచి వ్యక్తిని ఎన్నుకోవాలంటే ఓటు అనేది ఎంతో ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీ నారాయణ, ఆర్ఐలు రాజు, ఆంద్రయ్య, ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్ చెరు, విశాలభారతి

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని భవానిపురం వెంకటరమణ కాలనీ లో సహ్ గర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాలనీ వాసుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించిన సంస్థకు అభినందనలు తెలిపారు. భవానిపురం పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన కృషి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు నవనీత జగదీష్, కొల్లూరి మల్లేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవం

కూకట్ పల్లి, విశాలభారతి:

జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని రమ్య గ్రౌండ్ శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ 3వ ఫేజ్ జిహెచ్ఎంసి వార్డు ఆఫీసు వద్ద స్థానిక నాయకులతో కలిసి జాతి మతం కులం వర్గం లాంటి భేదాభిప్రాయాలు లేకుండా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయముగా ఓటు వేయాలని కట్టా నర్సింగ్ రావు ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు మాట్లాడుతూ 2011 జనవరి 25 నుంచి ప్రతీ సంవత్సరం ఓటర్ల దినోత్సవం జరుపు కుంటున్నామని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని ఓటును సక్రమంగా వినియోగించుకుంటే దేశం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. తమ విలువైన ఓటు హక్కును ఎటువంటి భయం, భీతి లేకుండా, కులం, మతం, ప్రాంతం, భాష లేకుండా లంచాలకు లొంగకుండా నిజాయితీగా ఓటును వినియోగించు కోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పరచాలని, విద్యార్థులు ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని ఓటు అనేది మానవుని యొక్క ప్రాథమిక హక్కు అన్నారు. ఓటరుగా నమోదు చేసుకునే బాధ్యత ప్రతి పౌరుని పైన ఉందని 18 ఏళ్ల వయస్సు కలిగిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ఓటర్ల నమోదు ప్రక్రియను పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వాలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమములో కొల్లా శంకర్, షేక్ సత్తార్, గౌతమ్ కాంబ్లే, ప్రేమ్ కుమార్, అంజి, నవీన్, రాజా వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు శారీరక దృఢత్వానికి తోడ్పడుతాయి

- మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, విశాలభారతి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య తర్వాత క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ లు అన్నారు. కెపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరివర్ధన్ రెడ్డి, బండి రమేష్ హాజరై టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసంతో పాటు శారీరక దృఢత్వానికి కూడా తోడ్పడతాయని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి టోర్నమెంట్లు జరగాలని వారు కోరారు. సందర్భంగా క్రీడాకారులను వారు అభినందించారు.






# సమిష్టి కృషితో ఆదర్శ మున్సిపాలిటీగా అమీన్ పూర్

- పదవులు లేకన్న ప్రజలతో మమేకం కావాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా అమీన్ పూర్ పురపాలక సంఘం పాలకవర్గం వీడ్కోలు సమావేశం

పటాన్ చెరు, విశాలభారతి

మున్సిపల్ పాలకవర్గం నిరంతర కృషి, ప్రజల భాగస్వామ్యంతో అమీన్ పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గం వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న అమీన్ పూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా మార్చడం జరిగిందని తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ శరవేగంగా విస్తరించడం జరిగిందని చెప్పారు. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశామని అన్నారు. దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు సైతం శాశ్వత పరిష్కారం చూపెట్టడం జరిగిందని తెలిపారు.. మున్సిపల్ పరిధిలో 80% పైగా అభివృద్ధి చేశామని పాలకవర్గ సభ్యులు తెలియజేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. పదవులు ఉన్న లేకపోయినా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే సమయం వచ్చినప్పుడు ప్రజలు మళ్ళీ అవకాశం ఇస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాలకవర్గం సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఆర్మూర్, విశాల భారతి

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ కాలమానినీ జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. 202526 సంవత్సరంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా ను అన్ని విభాగాలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థాయిగా నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు శ్రీనివాసరావు, జీవన్, శ్రీధర్ రెడ్డి, మరియు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.రాజు ప్రధాన కార్యదర్శి భూపేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ జిల్లా కోశాధికారి ప్రసాద్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు సోమరాజు అంబదాస రావు యూసుఫ్ అలీ బాబు అప్సర్ జాన్ సత్యపాల్ రవి కిరణ్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవకు విరమణ ఉండదు

- పదవి లేకున్నా ప్రజలకు సేవలు అందించాలి
- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ, విశాలభారతి:

పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో కోదాడ మున్సిపల్ పాలకవర్గం ముగుస్తున్న సందర్భంగా చైర్మన్ సామినేని ప్రమీల ఆధ్వర్యంలో వారిని శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం అన్ని విధాలుగా కృషి చేసిందని గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎంతో కష్టపడి పనిచేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. కరోనా మహమ్మారి, ఇటీవల వచ్చిన వరదల్లో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం, పారిశుద్ధ్య కార్మికులు తమ శక్తి వంచన లేకుండా అన్ని విధాలుగా పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ ప్రజల మన్ననాలను పొందారన్నారు. ప్రజా సేవకు విరమణ ఉండదు అని పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి పాలకవర్గ సభ్యులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ నేరాలపై అవగాన తప్పనిసరి

- అపరిచిత ఫోన్ నెంబర్ల కాల్స్ కు స్పందించొద్దు
- ట్రాఫిక్ రూల్స్ పాటించి, రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందండి
- సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్
- సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహణ కార్యక్రమం

పటాన్ చెరు, విశాలభారతి

సైబర్ నేరాలపై యువత విద్యార్థులు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచించారు. పటాన్ చెరు సబ్‌డివిజన్ పోలీసుల ఆద్వర్యంలో అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు .ఈ సందర్భంగా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని చెప్పారు. జిల్లాలో సైబర్ నేరాలు అధికంగా అమీన్ పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంటున్నాయని, సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో విద్యావంతులే అధికం అన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని సూచించారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్స్ ఆప్ వీడియో కాల్స్ చేయరని, డిజిటల్ అరెస్ట్ అని చేసే కాల్స్ ను నమ్మరాదని అన్నారు. అనుమానిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ కు రిపోర్ట్ చేయాలని సూచించారు. ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని, ఇంటి వద్ద పెద్దవారికి కూడా ఈ సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930కు కాల్ చేసి లేదా, యన్.సి.ఆర్.బి. (https://www.cybercrime.gov.in) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు.

**మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం..**

డ్రగ్ మహమ్మారి బారినపడి యువత జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఎస్పీ చెన్నూరి రమేష్ తెలిపారు. మొదట చిన్న, చిన్న సరదాలు పోయి అదికాస్త వ్యాసనంగా మారే అవకాశం ఉందని అన్నారు. గంజాయి అక్రమ రవాణా, అమ్మకం, సేవించిన వారి పై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. మాదక ద్రవ్యాలు వినియోగించినట్లు తెలిసినట్లైతే అట్టి వారిపై కేసు నమోదు చేసి, విద్యాసంస్థల నుండి టర్మినేట్ చేయించడం జరుగుతుందన్నారు. డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో జిల్లా పోలీసులకు విద్యార్థులు సహకరించాలని కోరారు.

**ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..**

ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ చెప్పారు. మోటర్ సైకిల్ నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్, కార్ డ్రైవ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మైనర్ లకు వాహనాలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు ఆలోచన చేయాలని, మైనర్లు వాహనాల నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. 18 సంవత్సరాలు నిండిన వారు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, వాహనాలు నడుపుతూ ఫోన్ మాట్లాడరాదని, పరిమిత వేగంలో నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డియస్పి రవీందర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డియస్పి వేణుగోపాల్ రెడ్డి, అమీన్ పూర్ ఇన్స్పెక్టర్ పి. నరేష్, బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లాలూ నాయక్, వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, అమీన్ పూర్ పట్టణ యువత తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం, 26.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోండి

**వ్యవసాయ అధికారి శ్రీనివాస్**

**ఆమనగల్లు, విశాలభారతి :**

నూతనంగా పట్టాదార్ పాస్ పుస్తకం పొంది రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోని వారు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ కోరారు. జనవరి ఒకటో తేదీలోగా పాసుపుస్తకం లేక సీసీఎల్ఎ నుంచి డిజిటల్ సంతకంతో పొందిన పత్రం ఉన్నవారు గతంలో దరఖాస్తు చేసుకొని వారు అర్హులని చెప్పారు. అర్హత ఉన్నవారు ఆధార్ కార్డు, బ్యాంకు, పట్టదారు పాస్ బుక్స్ చేసి ఏఈవోలకు అందించాలని ఆయన కోరారు.



## బొందుగుల మల్లమ్మ భౌతిక దేహానికి నివాళులు

- మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పల, విశాల భారతి**

దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొందుగుల యాకయ్య తల్లి బొందుగుల మల్లమ్మ (80) శుక్రవారం రాత్రి మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం వారి ఇంటికి వెళ్ళి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్,మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలున్నారు.



## అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజాపాలన

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- గ్రామసభల ద్వారా నిజమైన లబ్దిదారులను గుర్తిస్తాం
- మున్సిపల్ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధుల మంజూరు
- 20 ఏండ్ల కళ నెరవేర్చిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గ్రామసభల ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా అన్ని వార్డులలో మౌలిక వసతులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శనివారం పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలోని 16 వ వార్డు తట్టి అన్నారం, పలు వార్డులలో పలు రకాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, 16 వ వార్డు కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డితో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తట్టి అన్నారం వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేని మున్సిపాలిటీ, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఏడాదిలోనే వేల కోట్లతో ఎంతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. గత పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గడిచిన పదేళ్లలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే చిత్త శుద్ధితో నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వార్డులో అభివృద్ధి వేగవంతంగా పరుగులు పెడుతోందన్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. నిజమైన అర్హులకు ఇవ్వాలనే సంకల్పంతో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. మున్సిపాలిటీకి రూ.50 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, వైస్ చైర్మన్ చామా సంపూర్ణ విజయశేకర్ రెడ్డి, కమిషనర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరచారి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పర్యటన.. మమ:



- సాదాసీదాగా వెన్నంపల్లి సొసైటీ భవన ప్రారంభోత్సవం
- చోట లీడర్లదే హవా
- ప్రోటోకాల్ పాటించని నాయకులు
- సీనియర్లకు దూరం.. దూరం
- ముదిరిన వివాదం
- అలిగిన పార్టీ శ్రేణులు
- ముందే చెప్పిన విశాల భారతి



**విశాలభారతి,సైదాపూర్:**

అంతా అనుకున్నట్లే జరిగింది.. మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన ప్రోటోకాల్ వివాదానికి తెరలేపింది.. అమాత్యుల వారు సీనియర్లను కాదని చోటా లీడర్లను అందలమెక్కించారు. ఇంకేముంది బుడ్డ లీడర్లు అంతా నానా హంగామా చేశారు. దీంతో అలిగిన సీనియర్లు చేసేదేమీ లేక మంత్రి పర్యటన ఆసాంతం దూరం.. దూరంగా కనిపించారు. ఇలా మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం నాటి వెన్నంపల్లి పర్యటన మమ అన్నట్లుగా సాగింది.

**సొసైటీ భవనం ప్రారంభం..**

కొత్తగా నిర్మించిన సైదాపూర్ మండలం వెన్నంపల్లి సహకార సంఘం సొసైటీ భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. వరుస పర్యటనల రద్దు తర్వాత శుక్రవారం మండలంలో పర్యటించిన పొన్నం.. ఏదో చేద్దాంలే అన్నట్టుగా సహకార సంఘ భవనాన్ని ప్రారంభించారు. దీంతో ఎంతో ఆశగా ఎదురు చూసిన పార్టీ శ్రేణులు, స్థానిక రైతులకు నిరుత్సాహంతో వెనుదిరిగారు.

**కారపొట్లాల కోసం కొట్లాట..**

ఇటీవల మంత్రి పర్యటనల నేపథ్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేసిన స్థానిక నాయకులు, సొసైటీ పాలకవర్గం శుక్రవారం నాడు మాత్రం సాదాసీదాగా ఏర్పాట్లు చేసింది. శుక్రవారం నాటి పర్యటన కూడా మంత్రి రద్దు చేసుకుంటారేమో అన్న సందేహం వారిలో నెలకొంది. సంఘ భవన ప్రారంభోత్సవం అనంతరం కారపొట్లాల కోసం కార్యకర్తలు కొట్లాడుకోవడం అక్కడ కనిపించింది.

**రాజకీయ కోణమేనా..**

మంత్రి పొన్నం ప్రభాకర్ సహకార సంఘ భవన ప్రారంభోత్సవాన్ని తరచూ వాయిదా వేస్తూ వచ్చారు. ఇటీవల కాలంలో రెండు మూడు పర్యాయాలు మండలంలో పర్యటించిన ఆయన వెన్నంపల్లి సమీప గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కానీ వెన్నంపెల్లికి రాకుండా తన పర్యటనను రెండు మూడు పర్యాయాలు రద్దు చేసుకున్నారు.

**అభివృద్ధి పనుల్లో రాజకీయాలు వద్దు..**

పార్టీ కార్యకలాపాల్లోనే రాజకీయ కోణాన్ని ప్రదర్శించాలి తప్ప.. అభివృద్ధి పనుల విషయంలో రాజకీయం చూపెట్టొద్దంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

**ఇన్చార్జి మంత్రి దృష్టి సారిస్తేనే..**

ఈ విషయమై జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పార్టీ సీనియర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒకసారి నియోజకవర్గంలో పర్యటించి తాజా పరిణామాలను అంచనా వేసి పార్టీ ని చక్కదిద్దాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు. లేకుంటే పార్టీ మనగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆది నుంచి జెండా మోస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


మూడో "సారీ"..!

### ముందే చెప్పిన విశాల భారతి..

మంత్రి పొన్నం ప్రభాకర్ వరుస పర్యటనల రద్దు స్థానిక నాయకులు, కార్యకర్తలను గందరగోళం, అయోమయానికి గురిచేసింది. వారిలో ఉన్న నిరాశ నిస్పృహలను విశాల భారతి కథనం రూపంలో వెలుగులోకి తెచ్చింది. మూడో 'సారి'.. అంటూ మంత్రి వరస పర్యటనల రద్దు వార్తను ఈనెల 13న ప్రముఖంగా ప్రచురించింది. దీంతో ఆగమేగాల మీద మంత్రి తన పర్యటనను ఖరారు చేసుకుని శుక్రవారం సహకార సంఘ కార్యాలయాన్ని ప్రారంభించారు.



## పేటలో హోరా హోరి పోరు.. కబడ్డీ ఆటల జోరు

- ప్రథమ విజేతగా నాతి సవిందర్ కబడ్డీ టీం

**సూర్యాపేట, విశాల భారతి**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గత నాలుగు రోజులుగా న్యాయవాదులు కోర్టు సిబ్బంది వివిధ రకాల ఆటల పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. మొత్తం నాలుగు టీమ్ లను ఎన్నుకున్నారు. కెప్టెన్లుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి లింగయ్య, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాకి రామిరెడ్డి, సూర్యాపేట బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ సెక్రెటరీ జీలకర్ర చంద్రమౌళిలు వ్యవహరించారు. మొదటగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాకి రామ్ రెడ్డి జట్ల మధ్య జరిగిన కబడ్డీ పోరులో నాతి సవిందర్ కబడ్డీ టీం విజేతగా నిలిచింది. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి లింగయ్య, స్పోర్ట్స్ సెక్రటరీ జిలకర చంద్రమౌళి జట్ల మధ్య జరిగిన పోరులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి లింగయ్య టీం విజేతగా నిలిచింది. తదుపరి ఫైనల్ మ్యాచ్ లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్, స్పోర్ట్స్ సెక్రెటరీ జీలకర్ర చంద్రమౌళి కబడ్డీ జట్ల మధ్య ఆద్యంతం ఆసక్తికరంగా మారింది. విన్నవిభిన్న శైలితో జరిగిన హోరాహోరి పోరులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్ టీం జయభేరి మోగించి ఫస్ట్ ప్రైజ్ ఎగరేసుకుపోయింది. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్ కబడ్డీ టీం లో ప్రొఫెషనల్ ప్లేయర్ మాతంగి గోపి, సీనియర్ ప్లేయర్ బత్తిని వెంకటేశ్వర్లు ప్రతిభ చూపటంతో పాటు టీ మొత్తం కూడా ఆల్ రౌండ్ ప్రతిభ కనబరిచి రైడింగ్... క్యాచింగ్ అంశాల్లో మెరవడంతో టీం ప్రథమ స్థానంతో మెరిసింది. కబడ్డీలో రెండవ స్థానాన్ని బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ సెక్రెటరీ జీలకర చంద్రమౌళి కబడ్డీ టీం గెలుచుకుంది.




## ఎల్కతుర్తి ఎస్ఐని కలిసిన టిఆర్ఆర్ఎస్ నేతలు

**ఎల్కతుర్తి, విశాల భారతి**

ఎల్కతుర్తి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్ ను తెలంగాణ రైతు రక్షణ సమితి(టీ ఆర్ ఆర్ ఎస్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ ఆధ్వర్యంలో నేతలు కలిశారు. శనివారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి.. శాలువా తో సత్కరించారు. ఎల్కతుర్తి ఎస్ఐ గా బదిలీ పై వచ్చిన ప్రవీణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల అధికారిగా మంచి పేరు సంపాదించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీ ఆర్ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కొక్కు తిరుపతి,నాయకులు కోదాటి మాధవరావు, నాంపెల్లి అశోక్, సుకినె సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు వితరణ

**ఆర్మూర్, విశాల భారతి**

నందిపేట్ మండలం లక్కంపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా లక్కంపల్లి గ్రామ వాసి బొల్లపల్లి సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం లక్కంపల్లి ప్రైమరీ స్కూల్లో సుమారు 50 మంది స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తువులు, షూస్ పంపిణీ చేయడం జరిగింది. గ్రామానికి సేవ చేయడం గొప్ప అనుభూతినిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆవదూత గంగాధర్, పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ గారు , ధనుంజయ రెడ్డి ,హెడ్మాస్టర్ మరియుపీ ఆర్ టు మండల అధ్యక్షులు భూషణ్, ఉపాధ్యాయులు గంగాధర్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు లక్కంపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామంలోని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
26.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
8
vishalabharathi Telugu Daily


## నూతనకల్ ప్రెస్ క్లబ్ ఎన్నిక

**నూతనకల్, విశాలభారతి:**

మండలంలోని వివిధ పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులు శనివారం మండల కేంద్రంలో మండల ప్రెస్ క్లబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన నాగం సుధీర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చిప్పలపల్లి రవి, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల నరేష్, కోశాధికారిగా గుగులోతు శ్రీను నాయక్,కార్యవర్గ సభ్యులుగా మారగాని రమేష్,గుర్రం యాదగిరి,గొడిశాల యాదగిరి, బత్తుల ఉపేందర్, దేశపంగు నాగరాజు,మొగుళ్ళ గోపాల్, మున్న వెంకటేష్ గౌరవ సలహాదారులుగా మారగాని వెంకన్న, కళ్ళెం శంభారెడ్డి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.





# దత్తాపూర్ గ్రామంలో క్రీడా పోటీలు

**ఆర్మూర్, విశాల భారతి**

డొంకేశ్వర్ మండలంలోని దత్తపూర్ గ్రామంలో శనివారం యువకులకు,చిన్న పిల్లలకు బ్యాట్మెంటన్, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. బ్యాట్మెంటన్ పోటీల్లో 20 టీములు పాల్గొనగా మొదటి బహుమతి సందేశ్ అనిల్ లు కైవసం చేసుకున్నారు. రెండవ బహుమతి శ్రీకాంత్, గౌతమ్ లు కైవసం చేసుకున్నారు. వాలిబాల్, క్రికెట్ ఆటలో గెలుపొందిన వారికి గ్రామానికి చెందిన పోల్కం గంగాధర్ బహుమతులు అందజేసి యువకులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీకాంత్, బండారి ప్రవీణ్,మాజీ ఉప సర్పంచ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదిభట్ల మున్సిపల్ పాలకవర్గ వీడ్కోలు సమావేశం

- పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

ఆదిభట్ల మున్సిపల్ పాలకవర్గం సభ్యుల పదవీకాలం నేటితో ముగుస్తుండటంతో శనివారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాలకవర్గ సభ్యులను కమిషనర్ ఎన్ బాలకృష్ణ ఘనంగా సత్కరించి వారి సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు వేశామని చెప్పారు. నగరానికి కూతబెట్టి దూరంలో ఉన్న ఆదిభట్ల నియోజకవర్గంలో గత ఐదేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. తాను చైర్మన్గా పదవిలో ఉన్న ఆరు నెలల కాలంలోనే రూ. 60 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా ఆదిభట్ల టిసిఎస్ నుండి మంగళపల్లి వరకు రూ. 28 కోట్లతో 100 ఫీట్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. అదేవిధంగా అనేక రోడ్ల నిర్మాణం అంతర్గత మురుగు వ్యవస్థ నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లుగా ఆదిభట్ల మున్సిపల్ నుండి ప్రాతినిధ్యం వహించడం ఆనందంగా ఉందని గత ఆరు నెలలుగా చైర్మన్గా పాలకవర్గానికి నాయకత్వం వహించడం గర్వంగా ఉందని అన్నారు. పదవికి వీడ్కోలు పలికిన ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం తాము పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కామాండ్ల యాదగిరి, మాజీ వైస్ చైర్మన్ కోరే కలమ్మ జంగయ్య , కోఆప్షన్ సభ్యుడు పల్లె గోపాల్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# త్యాగాల కుటుంబం ఐలయ్యకు విప్లవ జోహార్లు

**మణుగూరు, విశాలభారతి:**

కాసాని ఐలయ్యది త్యాగాల కుటుంబమని అమరజీవి కాసాని ఐలయ్య కు సిపిఎం మణుగూరు మండల కమిటీ కొనియాడింది , కామ్రేడ్ కాసాని ఐలయ్యకు విప్లవ జోహార్లు అర్పించింది. శనివారం సిపిఎం రాష్ట్ర నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం మొదటి కార్యదర్శి సుదీర్ఘ కాలం సుజాతనగర్ సర్పంచ్ గా పనిచేసిన కాసాని ఐలయ్య ప్రభుత్వ శనివారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో అమరులయ్యారు. మణుగూరు పార్టీ కార్యాలయంలో సంతాప సూచికంగా సిపిఎం జెండాను సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు అవతనం చేశారు. అనంతరం కాసాని ఐలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు కార్యకర్తలు సంతాపం తెలిపి, అనంతరం సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో నరసయ్య, యాటాల ఎల్లయ్య, బోడ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ పోటీల్లో ప్రతిభను చాటిన రాధికా కాన్సెప్ట్ విద్యార్థి

**మణుగూరు, విశాలభారతి:**

జిల్లాస్థాయి అండర్17 క్రికెట్ పోటీల్లో రాధిక కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థి వి. రావుల నాయక్ ప్రతిభను చాటాడు. శనివారం పాఠశాలలో పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందించారు. స్థానిక మణుగూరు మండల రాజీవ్ గాంధీ నగర్ రాధికా కాన్సర్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి వి రాహుల్ నాయక్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో టి డి సి, తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అండర్ 17ఇంటర్ టి20 టోర్నమెంట్ లో 17 లో ఎంపిక చేయబడ్డాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ ,ఎకడమిక్ డీన్ మరియు పి ఈ టి అభినందనలు తెలియజేశారు .

# శ్రీవాసవ మాత ఆత్మార్పణ దినోత్సవాలను విజయవంతం చేయండి

- జనవరి 30 వ తేది సాయంత్రం పట్టణంలో భారీ శోభాయాత్ర
- పదివేల మందితో భారీ ఊరేగింపు

**సూర్యాపేట, విశాలభారతి**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలతో పాటు శ్రీ వాసవి మాల ధారణ వేడుకలు అంగరంగ వైభవంగా ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు సింగరకొండ రవీందర్ ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆత్మార్పణ, మాలాధారణ వేడుకల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మొట్టమొదటిసారిగా ఈ నెల 27 నుండి ఈనెల 31 వరకు 5 రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ సింగిరికొండ రవీందర్, కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆర్యవైశ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ నెల 27 న తే మాల ధారణ, వాసవి అమ్మవారికి అభిషేకం, 28న అమ్మవారికి మహిళలచే కుంకుమార్చన, 29 వ తేది వాసవిమాతకు మహా అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30న సూర్యాపేట పట్టణంలో సాయంత్రం 4 గంటలకు పదివేల మందితో కన్నుల పండువగా నాసిక్ బృందం చే రామ్ డోల్ కార్యక్రమం, కోలాటాలు,భజన బృందాలచే పెద్ద ఎత్తున కనివిని ఎరుగని రీతిలో శోభాయాత్ర కన్నులపండువగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 31న శ్రీ వాసవి మాతకు మహాభిషేకం, నవగ్రహ కలశ స్థాపన, హోమం, పూర్ణాహుతి, మహిళల చే అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాసవి మాత మాలధారణ స్వాములకు దేవాలయంలో ఐదు రోజులపాటు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు కలకోట లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, తోట శ్యామ్ ప్రసాద్, రాచకొండ శ్రీనివాస్, బిక్కుమళ్ల కృష్ణ, ఈగ దయాకర్, మీలా వంశీ, వెంపటి శభరినాధ్, తల్లా సోమయ్య, వంగవేటి రమేష్, గుండా శ్రీధర్, మంచాల శ్రీనివాస్, యామా సంతోష్, బజ్జూరి శ్రీనివాస్, తాళ్లపల్లి రామయ్య, గుమ్మడవెల్లి శ్యామ్ సుందర్, చిలుకల స్వాతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# చెస్ పోటీలలో సత్తా చాటుతున్న మాంటిస్సోరి విద్యార్థి

**మణుగూరు, విశాలభారతి:**

జాతీయస్థాయి చెస్ పోటీలలో మణుగూరు సత్యభాస్కర మాంటిస్సోరి నాలుగవ తరగతి విద్యార్థి టివీ సాత్విక్ చెస్ పోటీలలో మాంటిస్సోరి పాఠశాల చత్తా చాటాడని ప్రిన్సిపాల్ ఐజాక్ థామస్ శనివారం తెలిపారు. ఏపీలోని పెద్దాపురంలో ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనవరి 17 నుంచి 21 వరకు జరిగిన అండర్ 9 క్యాటగిరిలో 13వ జాతీయ స్థాయి స్కూల్స్ చెస్ ఛాంపియన్షిప్ లో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారని తెలిపారు. పూణేలో జరిగిన 37వ నేషనల్ చెస్ చాంపియన్షిప్ లో జాతీయ స్థాయిలో 28వ స్థానం కైవసం చేసుకున్నాడని తెలిపారు. విజయవాడలో జరిగిన భారతీయ నవీన క్రీడా ఉత్సవ్ కార్యక్రమంలో అండర్ 9 క్యాటగిరీలో 2వ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి ఎంపికకు జరిగిన స్టేట్ సెలక్షన్స్ లో ప్రథమ స్థానంలో ఉన్నాడని తెలియజేసారు.



# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**తొర్రూరు, విశాలభారతి:**

ప్రయాణికులకు ఆర్టీసీ బస్టాండ్లలో మెరుగైన సౌకర్యాలు అందే విధంగా కృషి చేయాలని ఆర్టీసీ కరీంనగర్ ఈడి ఖుస్రోశాఖాన్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. శనివారం తొరూరు బస్టాండ్ ను తనిఖీ చేశారు. అనంతరం బస్టాండ్ లో స్టాల్స్, లంచ్ రూము, బస్ ఎంక్వయిరీ రిపోర్టు పరిశీలించారు. బస్టాండ్ ను శుభ్రంగా ఉంచిన డిఎం ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం పద్మావతి, ఎస్టిఐ రజిత రెడ్డి, ఎంఎఫ్ విజయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు-విశాలభారతి:**

ఓటు ప్రజాస్వామ్య సమాజంలో అత్యంత శక్తివంతమైందని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ అన్నారు. యువజన అధికారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం, వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని సమతా డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటింగ్ సిస్టం పైన క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన బి. శ్రీజ, ఎం.భవాని, కె.రచన, ఎస్ ప్రవళిక, ఎం. హర్షిత, పి.మహేష్, బి. మహేష్, సిహెచ్ రచన, బి మధులత, ఎం హర్షితలకు కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

**నేరేడుచర్ల, విశాలభారతి:**

స్పందన జూనియర్ కళాశాలలో లైన్స్ క్లబ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల, స్పందన కళాశాల విద్యార్థులకు, ఓటర్ దినోత్సవం పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఓటు పై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కు వరం లాంటిదని అన్నారు. యువతి ,యువకులు, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన స్పందన మరియు ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

- విద్యార్థులతో భారీ ర్యాలీ

**వాజేడు, విశాలభారతి:**



జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో జడ్పిఎస్ ఎస్ హై స్కూల్ విద్యార్థులతో మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ గొప్పదని నినాదాలు చేస్తూ హై స్కూల్ ప్రాంగణం నుండి హనుమాన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు తాసిల్దార్ శ్రీనివాస్ ఎంఈఓ తేజ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ కుమారస్వామి, ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్,నాగారం పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, కాఫీడ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఈనెల 28న తండేల్ ట్రైలర్

యువ సామ్రాట్ నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' 2025లో రిలీజ్ కానున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీస్ లో ఒకటి, ఇప్పటివరకు విడుదలైన అన్ని పాటలకు బ్లాక్ బస్టర్ స్పందన లభించింది. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన బుజ్జి తల్లి, శివ శక్తి, హిలెస్సో హిలెస్సో పాటలు మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో, యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఈరోజు, మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను జనవరి 28న విడుదల చేస్తామని అనౌన్స్ చేశారు. ట్రైలర్ పోస్టర్‌లో, అల్యూమినియం బకెట్ ని వెపన్ గా పట్టుకొని నాగ చైతన్య, విలన్స్ చంపడానికి సిద్ధంగా ఉన్న ఫెరోషిషియస్ అవతారంలో కనిపించారు. బకెట్‌పై రక్తపు గుర్తులను కూడా మనం గమనించవచ్చు, ఇది సినిమాలో ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్ నుంచి ప్రజెంట్ చేస్తోంది. లవ్ ఎలిమెంట్స్ తో పాటు, సినిమాలో మంచి యాక్షన్ కూడా ఉంటుందని కూడా ఇది సూచిస్తుంది. అల్లు అరవింద్ సమర్పకుడిగా, గీతా ఆర్ట్స్ బ్యానర్ పై బన్నీ వాసు ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. టాప్ టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు, శ్యామ్‌దత్ సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్‌గా, శ్రీనాగేంద్ర తంగల ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు.

## కామెడీ ఎంటర్‌టైనర్



విశాల్ కథానాయకుడిగా సుందర్ సి దర్శకత్వంలో రూపొందిన చిత్రం'మద గజ రాజా'. ఇటీవలే తమిళంలో విడుదలై ఈ చిత్రం భారీ వసూళ్లను సాధిస్తున్నది. వరలక్ష్మి, అంజలి కథానాయికలుగా నటించారు. ఈ చిత్రాన్ని సత్యకృష్ణ ప్రొడక్షన్స్ తెలుగులో విడుదల చేస్తున్నది. ఈ నెల 31న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ కానుంది. శనివారం ట్రైలర్‌ను అగ్ర నటుడు వెంకటేష్ విడుదల చేశారు.యాక్షన్, కామెడీ హంగులతో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. ముఖ్యంగా విశాల్, సంతానం మధ్య వచ్చే సన్నివేశాలు చక్కటి హాస్యాన్ని పండించాయి. యాక్షన్ ఘట్టాల్లో విశాల్ పవర్‌ఫుల్‌గా కనిపించారు. అంజలి, వరలక్ష్మీ శరత్‌కుమార్ గ్లామర్‌తో మెప్పించారు. కామెడీ ఎంటర్‌టైనర్‌లను తెరకెక్కించడంలో సిద్ధహస్తుడైన దర్శకుడు సుందర్ సి తనదైన శైలిలో ఈ చిత్రాన్ని తెరకెక్కించాడని, ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు కూడా నచ్చుతుందని మేకర్స్ పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: విజయ్ ఆంటోని, నిర్మాణం: జెమినీ ఫిలిం సర్క్యూట్, తెలుగు రిలీజ్: సత్యకృష్ణన్ ప్రొడక్షన్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సుందర్ సి.

## వెంకటలచ్చిమిలో పాయల్

‘ఆర్‌ఎక్స్ 100’ ‘మంగళవారం’ వంటి చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైంది కథానాయిక పాయల్ రాజ్‌పుత్. ఆమె టైటిల్ రోల్‌ని పోషిస్తున్న తాజా చిత్రం ‘వెంకటలచ్చిమి’ శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. పాన్ ఇండియా స్థాయిలో ఆరు భాషల్లో తెరకెక్కించబోతున్న ఈ చిత్రానికి ముని దర్శకత్వం వహిస్తున్నారు. రాజా, ఎస్ఎస్ చౌదరి నిర్మాతలు.ఆదివాసీ మహిళ ప్రతీకార కథగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని, కథ, కథనాలు ఆసక్తికరంగా ఉంటాయని దర్శకుడు ముని పేర్కొన్నారు. ఈ కథ తనకు ఎంతగానో నచ్చిందని, ఈ సినిమా తర్వాత తనను ప్రేక్షకులు వెంకటలచ్చిమి అనే పేరుతో పిలుస్తారని, అంత బలమైన భావోద్వేగాలుంటాయని పాయల్ రాజ్‌పుత్ చెప్పింది. ఈ చిత్రానికి సంగీతం: వికాస్ బడిశా, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ముని.





## నువ్వే కావాలి..

మెహబూబ్ దిల్‌సే, శ్రీసత్య ప్రధాన పాత్రల్లో నటించిన ‘నువ్వేకావాలి’ అనే ప్రైవేట్ గీతాన్ని ఇటీవల ఆవిష్కరించారు. భార్గవ్ రవడ దర్శకుడు. సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించిన ఈ గీతాన్ని భార్గవ్ రవడ, వైషు మాయ ఆలపించారు. మనీష్ కుమార్ సంగీతాన్నందించారు. యూరప్‌లోని బార్సిలోన, మెక్సికో, పారిస్ వంటి అందమైన లొకేషన్లలో ఈ పాటను తెరకెక్కించారు.మెహబూబ్ దిల్‌సే, శ్రీసత్య ప్రధాన పాత్రల్లో నటించిన ‘నువ్వేకావాలి’ అనే ప్రైవేట్ గీతాన్ని ఇటీవల ఆవిష్కరించారు. భార్గవ్ రవడ దర్శకుడు. సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించిన ఈ గీతాన్ని భార్గవ్ రవడ, వైషు మాయ ఆలపించారు. మనీష్ కుమార్ సంగీతాన్నందించారు. యూరప్‌లోని బార్సిలోన, మెక్సికో, పారిస్ వంటి అందమైన లొకేషన్లలో ఈ పాటను తెరకెక్కించారు.



## ఆ ఫీల్ రాకపోతే నేను వర్క్ చేయలేను

ప్రస్తుతం తన జీవితంలో ప్రతి సినిమాను ఇదే చివరిదని భావించే దశలో ఉన్నానని సినీ నటి సమంత అన్నారు. సాధారణంగా ఉండే సినిమాలను ఎన్నో అంగీకరించొచ్చని... కానీ, కచ్చితంగా ప్రేక్షకులపై ప్రభావాన్ని చూపే వాటినే ఎంపిక చేసుకుంటున్నానని చెప్పారు. వంద శాతం నమ్మితేనే ఆ పాత్రలను చేస్తానని, లేకపోతే చేయలేనని తెలిపారు. రాజ్ అండ్ డీకే ఎక్కువగా సవాలుగా అనిపించే పాత్రలనే రూపొందిస్తున్నారని... వారితో కలిసి వర్క్ చేయడం తనకు ఎంతో సంతృప్తిగా ఉంటుందని చెప్పారు. నటనకు ఎక్కువ ప్రాధాన్యత ఉండే పాత్రలను వారు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. గొప్పగా నటించాను అనే ఫీల్ రాకపోతే తాను వర్క్ చేయలేనని అన్నారు. ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.